444) లలిత

ప॥ నీ వొక్కడవే నాకు చాలు నీరజాక్ష నారాయణ। నీవే నాకు గతియని తెలిసితి నొక్కొని యితరము వృథా వృథా ॥

చ॥ మీనామోచ్చారణమే మెరసిన దుఃఖ్నివారణము। మీనామోచ్చారణమే మెలగుశుభకరము।
నానావేదశాస్త్రములు నవపురాణేతిహాసములు। మీనామములోనే వున్నవి మిగిలిన విన్నియూ వృథా వృథా ॥

చ॥ నీపాదమూలము నింగియు భువియు రసాతలము। నీపాదమూలము నిఖిలజీవపరిణామములు।
దీపించినచరా చరంబులు దివ్యులు మునులును సర్వమును। నీపాదమూలమే మరి నెరి నితరంబులు వృథా వృథా ॥

చ॥ దేవ మీతిరుమేను దిక్కను బ్రహ్మాండాధారము। దేవ మీతిరుమే నుత్పత్తిస్థితిలయములకును ఆకరము।
శ్రీవేంకటపతి నాభావము చిత్తము నీకే సమర్పణ। దేవ మీశరణము చొచ్చితి దికులన్నియును వృథా వృథా ॥